Registered No. HSE/49. [Price : Rs. 1.50 Paise]

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 5 ] HYDERABAD, WEDNESDAY, MARCH 25, 2015.

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th March, 2015.

L.A. BILL NO. 5 OF 2015.

A BILL TO PROVIDE FOR ISSUANCE OF INTEGRATED REGISTRATION AND FURNISHING OF COMBINED RETURNS UNDER CERTAIN LABOUR LAWS BY CERTAIN ESTABLISHMENTS IN THE STATE OF ANDHRA PRADESH.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-sixth Year of the Republic of India, as follows:

Short title, extent and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) Act, 2015;

(2) It extends to the whole of the State of Andhra Pradesh;

(3) It shall come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint and different dates may be appointed for different provisions.

Definitions.

2. In this Act, unless the context otherwise requires,--

(a) *"employer"*, in relation to the concerned Scheduled Act, means the person who is required to obtain Registration and furnish Returns under that Act;

(b) *"Commissioner of Labour"* means the Head of the Office of the Commissioner of Labour;

(c) *"establishment"* has the meaning assigned to it in the concerned Scheduled Act;

(d) *"Form"* means the forms specified in the Second Schedule;

(e) *"Government"* means the State Government;

(f) *"notification"* means a notification published in the Andhra Pradesh Gazette and the word 'notified' shall be construed accordingly;

(g) *"Scheduled Act"* means an Act specified in the First Schedule;

(h) "State" means the State Goverment of Andhra Pradesh;

(i) "Rules" means the rules framed under the Scheduled Acts.

Effect of laws Specified in Schedule-I.

3. On and from the commencement of this Act, the Act at Sl.No.1 of the First Schedule and the Andhra Pradesh Rules made under the Central Acts specified in the First Schedule shall have effect subject to the provisions of this Act.

4. (1) On and from the commencement of this Act, an employer, in relation to an establishment to which the Scheduled Acts apply, shall apply for integrated registration online under the First Schedule Acts in Form-A of the Second Schedule.

Application for Integrated registration under the Scheduled Acts and filing of Combined.

(2) The Registration Certificate in Form-C shall be issued instantaneously subject to verification after issuance.

(3) Manual issuance of Registration Certificate shall be prohibited from the date to be notified by the Commissioner of Labour.

(4) The validity of the Registration shall be upto 31st March of the third Year from the date of issue. The Registration, wherever requires renewal under the Scheduled Acts, shall be renewed for a further period of three years within 31 days before the expiry of the Registration.

(5) The Fee payable for issuance of the Integrated Registration shall be as notified by the Commissioner of Labour.

(6) An employer in relation to an establishment to which the Scheduled Acts apply, shall submit Combined Return on Form-B of the Second Schedule.

(7) The relevent provisions of the State Act and the Andhra Pradesh Rules made under the respective Central Acts in the First Schedule shall be deemed to have been amended to that extent.

5. The commencement of this Act shall not affect,--

Savings.

(1) the previous operation of any provision of any Scheduled Act or the validity, invalidity, effect or consequence of anything done or suffered under that provision, before the relevent period;

(2) any right, privilege, obligation or liability already acquired, accrued or incurred under any Scheduled Act, before the relevent period;

(3) any penalty, forefeiture or punishment incurred or inflicted in respect of any offence committed under any Scheduled Act, before the relevant period;

(4) any investigation, legal proceeding or remedy in respect of any such right, previlege, obligation, liability, penalty, forfeiture or punishment aforesaid and any such investigation, legal proceeding or remedy in respect of any such right, previlege, obligation, liability, penalty, forfeiture or punishment shall be instituted, continued or disposed of, as the case may be, in accordance with that Scheduled Act.

**Explanation:-** For the purpose of this section, the expression "relevant period" means the period during which an estblishment is or was covered under this Act.

Power to amend Forms.

6. The Government may, if it is of opinion that it is expedient so to do, by notification in the official Gazette, amend any Form and thereupon such Form shall, subject to the provisions of this Act shall be deemed to have been amended accordingly.

Power to remove difficulties.

7. If any difficulty arises in giving effect to the provisions of this Act, the Goverment may, by notification remove difficulties by orders not inconsistent with the provisions of this Act, but which appear to them to be necessary or expedient to remove such difficulty.

8. For the purpose of giving effect to the provisions of this Act, it shall be competent for the Government to issue such directions as they deem fit to the officers, and authorities subordinate to them and also to any local authority and it shall be the duty of such officers, authorities and local authorities to comply with such directions. Power to give directions.

9. (1) The Government may, by notification, alter, add to or cancel any of the Schedules; Power to amend Schedules.

(2) Where a notification has been issued under sub-section (1), there shall, unless the notification is in the meantime rescinded, be introduced in the Legislature of the State, as soon as may be but in any case during the next session of the Legislature of the State following the date of the issue of the notification, a Bill on behalf of the Government, to give effect to the alteration, addition or cancellation, as the case may be, of the Schedule specified in the notification, and the notification shall cease to have effect when such Bill becomes law, whether with or without modifications, but without prejudice to the validity of anything previously done thereunder;

Provided that if the notification under sub-section (1) is issued when Legislature of the State is in session, such a Bill shall be introduced in the Legislature of the State during that session:

Provided further that where for any reason a bill as aforesaid does not become law within six months from the date of its introduction in the Legislature of the State, the notification shall cease to have effect on the expiration of the said period of six months.

## FIRST SCHEDULE

[See Sec. 2 (c) and (i) ]

(1). The Andhra Pradesh Shops and Establishments Act, 1988 (Act No. 20 of 1988) and the Andhra Pradesh Shops and Establishments Rules, 1990 framed thereunder;

(2). The Motor Transport Workers Act, 1961 (Central Act 27 of 1961) and the Andhra Pradesh Motor Transport Workers Rules, 1963 framed thereunder ;

(3) The Contract Labour (Regulation and Abolition) Act, 1970 (Central Act No.37 of 1970) and the Andhra Pradesh Contract Labour (Regulation and Abolition) Rules, 1971 framed thereunder;

(4) The Inter State Migrant Workmen (Regulation of Employment and Conditions of Service) Act, 1979 (Central Act No. 30 of 1979) and the Andhra Pradesh Inter State Migrant Workmen (Regulation of Employment and Conditions of Service) Rules, 1982 framed thereunder;

(5) The Building and Other Construction Workers (Regulation of Employment and Conditions of Service) Act, 1996 (Central Act No.27 of 1996) and the Andhra Pradesh Building and Other Construction Workers (Regulation of Employment and Conditions of Service) Rules, 1999 framed thereunder;

(6) Payment of Gratuity Act, 1972 (Central Act No.39 of 1972) and the Andhra Pradesh Compulsory Gratuity Insurance Rules, 2011 framed thereunder.

## STATEMENT OF OBJECTS AND REASONS

As per the existing provisions of the Acts, the employer of an establishment has to apply for one or more registrations under the following Labour Laws and the periodicity of the registration defers from Act to Act as detailed below:

| Sl.No. | Act | Remarks |
|---|---|---|
| 1. | AP Shops and Establishments Act, 1988 | The registration is valid from 1st January to 31st December. It has to be renewed 30 days in advance without penality. |
| 2. | Motor Transport Workers Act, 1961 | The Registration is valid from 1st January to 31st December. It has to be renewed 60 days in advance. |
| 3. | Contract Labour (Regulation and Abolition) Act, 1970-Principal Employer | It is a permanent registration and need to be amended as and when the contractor is changed. |
| 4. | Interstate Migrant Workmen (Regulation of Employment and Conditions of Service) Act, 1979 - Principal Employer | It is a permanent registration and need to be amended as and when the contractor is changed. |
| 5. | Building & Other Construction Workers (Regulation of Employment and Conditions of Service) Act, 1996 | One time registration, valid till the completion of the work. |
| 6. | Payment of Gratuity Act, 1972 | One time registration. |

The objects of the above registration is to identify the establishment which is required to implement the labour welfare and service conditions of the workers employed in the establishments. To obviate the requirement of applying for every registration separately and also to facilitate assigning Unique Labour Identity Number (LIN)

implemented by the Government of India, the integration of the above registrations into one registration and also streamlinig the period if registration are essential. The verification of compliance with the provisions of Labour Laws can be taken up after issuing registration.

As mandated by the Inforamtion Technology Act, 2000 and A.P. Information Technology (Electronic Service Delivery) Rules, 2011, the Labour Department have launched online services in accordance with IT Action Plan of the Department and commenced registrations and renewals of shops and establishments under A.P. Shops and Establishments Act, 1988 through mee-seva. The Registrations and other services under other Labour Laws are also due to be launched online.

Further, the employer has to file various Returns under the above Labour Laws which need to be streamlined by way of combined return under all applicable Labour Laws and also facilitate online filing due to the provisions of the Information Technology Act, 2000.

The A.P. Shops and Establishments Act, 1988 is a State Act whereas the other 5 Labour Laws mentioned above are Central Acts. Power is conferred on the State Government to make Rules applicable for the establishments for which the State Government is the "appropriate Governmet".

In view of the above provisions it has been decided to, -

(1) Facilitate issuance of an integrated registration under all Labour Laws online, subject to verification after issuance;
(2) To prescribe validity of the registration as 31st March of the 3rd year uniformly, from the date of issue;
(3) To prescribe "Combined Return under all Labour Laws" and facilitate online filing;
(4) The Commissioner of Labour shall be the Authority for the purpose of this Act.

Accordingly it has been decided to undertake a suitable legislation.

This Bill seeks to give effect to the above decisions.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment, Factories,
Youth & Sports, Skill Development and
Enterpreneurship.

# MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (3), 6, 7 and 9 of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act. All notifications issued, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment, Factories,
Youth & Sports, Skill Development and
Enterpreneurship.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under various Labour Laws by certain Establishments) Bill, 2015, after it is passed by both Houses of the State Legislature may be submitted to the Governer for his assent under article 200 of the Constitution of India.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment, Factories, Youth & Sports, Skill Development and Enterpreneurship.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 5వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని కొన్ని సంస్థల ద్వారా కొన్ని కార్మిక శాసనముల క్రింద ఏకీకృత రిజిస్ట్రీకరణ జారీ మరియు సమిష్ఠి రిటర్నులను సమర్పించుటకు వీలు కలిగించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (కొన్ని సంస్థలచే వివిధ కార్మిక శాసనముల క్రింద ఏకీకృత రిజిస్ట్రీకరణ జారీ మరియు సమిష్ఠి రిటర్నులను సమర్పించుటకైన) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికిని విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును మరియు వేరు వేరు నిబంధనలకు వేరు వేరు తేదీలను నియతము చేయవచ్చును.

2. ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు

(ఎ) "యజమాని" సంబంధిత అనుసూచిత చట్టమునకు సంబంధించి, ఆ చట్టము క్రింద రిజిస్ట్రీకరణను పొందవలసిన మరియు రిటర్నులను సమర్పించవలసిన వ్యక్తి అని అర్థము;

(బి) "కార్మిక కమీషనరు" అనగా కార్మిక కమీషనరు కార్యాలయము యొక్క అధిపతి అని అర్థము;

(సి) "సంస్థ" అనగా సంబంధిత అనుసూచిత చట్టములో దానికి ఒసగబడిన అర్థమును కలిగి ఉండును;

(డి) "నమూనా" అనగా రెండవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన నమూనాలు అని అర్థము;

(ఇ) "ప్రభుత్వము" అనగా రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(ఎఫ్) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు 'అధిసూచిత' అను పదమును తదనుసారంగా అన్వయించుకొనవలెను;

(జి) "అనుసూచిత చట్టము" అనగా మొదటి అనుసూచిలో నిర్దిష్టపరచబడిన చట్టమని అర్థము;

(హెచ్) "రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(ఐ) "నియమములు" అనగా అనుసూచిత చట్టముల క్రింద రూపొందించబడిన నియమములు అని అర్థము.

అనుసూచి-1లో నిర్దిష్ట పరచబడిన శాసనముల యొక్క ప్రభావము

3. ఈ చట్టము ప్రారంభమున మరియు అప్పటి నుండి, మొదటి అనుసూచిలోని వరుస సంఖ్య 1వద్ద గల చట్టము మరియు మొదటి అనుసూచిలో నిర్దిష్టపరచబడిన కేంద్ర చట్టముల క్రింద చేయబడిన ఆంధ్రప్రదేశ్ నియమములు ఈ చట్టపు నిబంధనలకు లోబడి అమలు కలిగి ఉండును.

అనుసూచిత చట్టముల క్రింద ఏకీకృత రిజిస్ట్రీకరణకు మరియు సమిష్టి రిటర్ను దాఖలు చేయుట కొరకు దరఖాస్తు.

4. (1) ఈ చట్టము ప్రారంభమున మరియు అప్పటి నుండి అనుసూచిత చట్టములు వర్తించు సంస్థకు సంబంధించి ఒక యజమాని, మొదటి అనుసూచిలోని చట్టముల క్రింద రెండవ అనుసూచిలో గల నమూనా-ఏ లో ఆన్‌లైనులో ఏకీకృత రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయవలెను.

(2) జారీ అయిన తరువాత పరిశీలనకు లోబడి తక్షణమే నమూనా-సీ లో రిజిస్ట్రీకరణ ధృవపత్రము జారీచేయబడవలెను.

(3) కార్మిక కమీషనరుచే అధిసూచించబడునట్టి తేదీ నుండి వ్రాతపూర్వకమైన రిజీస్ట్రీకరణ ధృవపత్రమును జారీచేయుట నిషేధించబడవలెను.

(4) జారీచేయబడిన తేదీ నుండి మూడవ సంవత్సరపు మార్చి నెల 31వ తేదీ వరకు రిజిస్ట్రీకరణ శాసనమాన్యతను కలిగి ఉండును. అనుసూచిత చట్టముల క్రింద నవీకరణ అవసరమైనపుడెల్లను, రిజిస్ట్రీకరణ ముగియుటకు ముందుగా 31 దినములలోపల తదుపరి మూడు సంవత్సరముల కాలావధికి రిజిస్ట్రీకరణ నవీకరించబడవలెను.

(5) ఏకీకృత రిజిస్ట్రీకరణ యొక్క జారీకి చెల్లించదగు ఫీజును, కార్మిక కమీషనరుచే అదిసూచింపబడవలెను.

(6) అనుసూచిత చట్టముల వర్తించు సంస్థకు సంబంధించి, యజమాని, రెండవ అనుసూచిలోని నమూనా-బీ లో సమిష్టి రిటర్నును సమర్పించవలెను.

(7) రాష్ట్ర చట్టము యొక్క సంబంధిత నిబంధనలు మరియు మొదటి అనుసూచిలోని ఆయా కేంద్ర చట్టముల క్రింద చేయబడిన ఆంధ్రప్రదేశ్ నియమములు ఆ మేరకు సవరించబడినట్లుగా భావించవలెను.

5. ఈ చట్టము యొక్క ప్రారంభము వలన ఈ క్రింది వాటిపై ప్రభావము ఉండదు,- వ్యావృత్తులు

(1) తత్సంబంధ కాలావధికి ముందు, ఏదేని అనుసూచిత చట్టము యొక్క ఏదేని నిబంధన పూర్వపు వర్తింపునకు లేదా శాసనమాన్యతకు, శాసనమాన్యత లేకుండుటకు లేదా ప్రభావము పర్యవసానముగా ఆ నిబంధన క్రింద చేసిన లేదా బాధను అనుభవించిన దేనికైననూ;

(2) తత్సంబంధ కాలావధికి ముందు, ఏదేని అనుసూచిత చట్టము క్రింద ఇదివరకే పొందిన, ఒనగూడిన ఏదేని హక్కు, విశేషాధికారము, బాధ్యత లేదా దాయిత్వము లేదా దేనికైననూ;

(3) తత్సంబంధ కాలావధికి ముందు, ఏదేని అనుసూచిత చట్టము క్రింద చేసిన ఏదేని అపరాధమునకు సంబంధించి ఏదేని పెనాల్టీ, కోల్పోవుట లేదా అనుభవించిన లేదా విధించబడిన శిక్షకు ;

(4) పైన పేర్కొనబడిన ఏదేని అట్టి హక్కు, విశేషాధికారము, బాధ్యత, దాయిత్వము, పెనాల్టీ, కోల్పోవుట లేదా శిక్షకు సంబంధించి ఏదేని దర్యాప్తు, శాసనిక చర్య లేదా పరిహారమునకు మరియు ఆ అనుసూచిత చట్టమును అనుసరించి ప్రారంభించబడు, కొనసాగించబడు లేదా సందర్భానుసారము పరిష్కరించబడు ఏదేని అట్టి హక్కు, విశేషాధికారము, బాధ్యత, దాయిత్వము, పెనాల్టీ కోల్పోవుట లేదా శిక్షకు.

**విశదీకరణ:-** ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు "తత్సంబంధ కాలావధి" అను పదబంధమునకు ఈ చట్టము క్రింద ఉన్న లేదా వర్తించదగు సంస్థ కాలావధి అని అర్థము.

6. ఏదేని నమూనాను సవరించుట ఆవశ్యకమని ప్రభుత్వము అభిప్రాయబడిన యెడల, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా సవరించవచ్చును. మరియు అటుమీదట ఈ చట్టపు నిబంధనలకు లోబడి తదనుసారముగా అట్టి నమూనా సవరించబడినట్లు భావించబడవలెను. నమూనాలను సవరించుటకు అధికారము

7. ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడిన యెడల, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి ఉత్తర్వుల ద్వారా అట్టి చిక్కులను తొలగించుట అవసరమని లేదా ఉపయుక్తమని భావించినపుడు ప్రభుత్వము, అధిసూచన ద్వారా సవరించవచ్చును. చిక్కులను తొలగించుటకు అధికారము

ఆదేశములు ఇచ్చుటకు అధికారము.

8. ఈ చట్టము యొక్క నిబంధనలు అమలుపరచు నిమిత్తము, ప్రభుత్వము తాను ఉచితమని భావించునట్టి ఆదేశములను అధికారులు మరియు వారికి అధీనస్థులైన ప్రాధికారులకు మరియు ఎవరేని స్థానిక ప్రాధికారికి కూడా జారీచేయవచ్చును. మరియు అట్టి అధికారులు, ప్రాధికారులు మరియు స్థానిక ప్రాధికారులు అట్టి ఆదేశములను పాటించుటకు బద్ధులై ఉండవలెను.

అనుసూచీలను సవరించుటకు అధికారము.

9. (1) ప్రభుత్వము, అధిసూచన ద్వారా, ఏవేని అనుసూచీలను మార్పు చేయవచ్చును, వాటికి చేర్చవచ్చును లేదా రద్దుపరచవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీచేయబడిన మీదట, ఈలోగా సదరు అధిసూచన రద్దు చేయబడిననే తప్ప, దానిని సాధ్యమైనంత వెంటనే రాష్ట్ర శాసనమండలి సమక్షమున ప్రవేశ పెట్టవలెను. అయితే అధిసూచన జారీచేయబడిన తేదీ తరువాత వచ్చే తదుపరి రాష్ట్ర శాసనమండలి సమావేశములో, అధిసూచనలో నిర్ధిష్టపరచబడిన మార్పులు, చేర్పులకు సందర్భానుసారము రద్దుకు ప్రభావము కలిగించు నిమిత్తము ప్రభుత్వము తరపున ఒక బిల్లును ప్రవేశపెట్టవలెను. మార్పులతోగాని, మార్పులు లేకుండా గాని సదరు బిల్లు శాసనమైన పిమ్మట, సదరు అధిసూచన అమలును కోల్పోవును. అయితే అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము వాటిల్లరాదు:

అయితే, రాష్ట్ర శాసనమండలి సమావేశంలో ఉండగా, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీచేయబడిన యెడల, ఆ సమావేశములోనే అట్టి బిల్లును ప్రవేశపెట్ట వలసి ఉండును:

అంతేకాక ఏదేని కారణము వలన, రాష్ట్ర శాసనమండలిలో ప్రవేశపెట్టబడిన బిల్లు ఆరు నెలల లోపల శాసనము కాకపోయిన యెడల, సదరు ఆరు నెలల కాలావధి ముగిసిన మీదట ఆ అధిసూచన అమలును కోల్పోవును.

మొదటి అనుసూచి

(2(సి) మరియు (i) పరిచ్ఛేదమును చూడుము)

(1) ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 (1988లోని 20వ చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల నియమావళి 1990 క్రింద రూపొందించబడినవి;

(2) మోటారు రవాణా వర్కర్ల చట్టము, 1961 (1961లోని 27వ కేంద్ర చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా వర్కర్ల నియమావళి, 1963 క్రింద రూపొందించబడినవి;

(3) కాంట్రాక్టు కార్మికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టము, 1970 (1970లోని 37వ కేంద్ర చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు కార్మికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) నియమావళి 1971 క్రింద రూపొందించబడినవి;

(4) అంతర్ రాష్ట్ర వలస పనివారల (ఉపాధి మరియు సేవా నిబంధనల క్రమబద్ధీకరణ చట్టము, 1979 (1979లోని 30వ కేంద్ర చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ అంతర్ రాష్ట్ర వలస పనివారల (ఉపాధి మరియు సేవా నిబంధనల క్రమబద్ధీకరణ) నియమావళి, 1982 క్రింద రూపొందించబడినవి;

(5) భవన మరియు ఇతర నిర్మాణ పనివారల (ఉపాధి మరియు సేవా నిబంధనల క్రమబద్ధీకరణ) చట్టము, 1996 (1996లోని 27వ కేంద్ర చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ పనివారల (ఉపాధి మరియు సేవా నిబంధనల క్రమబద్ధీకరణ) నియమావళి, 1999 క్రింద రూపొందించబడినవి;

(6) గ్రాట్యుటీ చెల్లింపు చట్టము, 1972 (1972లోని 39వ కేంద్ర చట్టము) మరియు ఆంధ్రప్రదేశ్ నిర్బంధ గ్రాట్యుటీ భీమా నియమములు, 2011 క్రింద రూపొందించబడినవి;

## ఉద్దేశాలు - కారణాలు

ప్రస్తుతమున్న చట్టముల యొక్క నిబంధనల ప్రకారం, ఈ క్రింది కార్మిక శాసనముల క్రింద సంస్థ యజమాని ఒకటి లేదా అంతకుమించిన రిజిస్ట్రేషన్ల నిమిత్తం దరఖాస్తు చేయవలెను, రిజిస్ట్రేషను నియతకాలికత ఈ క్రింద వివరించినట్లుగా ఒక చట్టము నుండి మరొక చట్టమునకు వ్యత్యాసం ఉంటుంది:-

| వరుస సంఖ్య | చట్టము | విశేషాంశములు |
|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 | రిజిస్ట్రేషను జనవరి 1 నుండి డిసెంబరు, 31 వరకు చెల్లుబాటగును. దీనిని జరిమానా లేకుండా 30 దినములకు ముందుగా నవీకరించుకోవాలి. |
| 2. | మోటారు రవాణా వర్కర్ల చట్టము, 1961 | రిజిస్ట్రేషను జనవరి 1 నుండి డిసెంబరు, 31 వరకు చెల్లుబాటగును. దీనిని జరిమానా లేకుండా 60 దినములకు ముందుగా నవీకరించుకోవాలి. |
| 3. | కాంట్రాక్టు కార్మికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టము, 1970-ముఖ్య యజమాని | ఇది శాశ్వత రిజిస్ట్రేషను, కాంట్రాక్టరు మారినపుడెల్లను సవరించవలసిన అవసరం ఉంటుంది. |
| 4. | అంతర్ రాష్ట్ర వలస పనివారల (ఉపాధి మరియు సేవా నిబంధనల క్రమబద్ధీకరణ) చట్టము, 1979-ప్రధాన యజమాని | ఇది శాశ్వత రిజిస్ట్రేషను, కాంట్రాక్టరు మారినపుడెల్లను సవరించవలసిన అవసరం ఉంటుంది. |
| 5. | భవన మరియు ఇతర నిర్మాణ పనివారల (ఉపాధి మరియు సేవా నిబంధనల క్రమబద్ధీకరణ) చట్టము, 1996. | ఒకే పర్యాయం రిజిస్ట్రేషను, పని పూర్తయ్యేంత వరకు చెల్లుబాటవుతుంది. |
| 6. | గ్రాట్యుటీ చెల్లింపు చట్టము, 1972 | ఒకే పర్యాయం రిజిస్ట్రేషను. |

సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమును, సేవా నిబంధనలను అమలు చేయుటకై అవసరమగునట్టి సంస్థను గుర్తించడం, పైన పేర్కొన్న రిజిస్ట్రేషను యొక్క లక్ష్యములు. ప్రతి రిజిస్ట్రేషనును వేరుగా దరఖాస్తు చేయవలసిన అవసరాన్ని ముందు చర్యగా నిరోధించడం, అంతేకాకుండా, భారత ప్రభుత్వముచే అమలు చేయబడు విశిష్ట కార్మిక గుర్తింపు సంఖ్య (ఎల్.ఐ.ఎన్.) ను ఒసగుటకు సుగమం చేయడం, పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ల ఏకీకరణను ఒకే రిజిస్ట్రేషనుగా చేయడం, అంతేకాకుండా రిజిస్ట్రేషను కాలావధిని క్రమబద్ధం చేయడం వంటివి ఆవశ్యకం. రిజిస్ట్రేషనును జారీ చేసిన తరువాత కార్మిక–శాసనాల నిబంధనల అమలు చేయుటకు సంబంధించి పరిశీలనను చేపట్టవచ్చును.

సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం, 2000 మరియు ఆంధ్రప్రదేశ్ సమాచార పరిజ్ఞాన (ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరి) నియమావళి, 2011 ఆదేశించినందున, శాఖ యొక్క ఐ.టి. కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కార్మిక శాఖ ఆన్‌లైన్ సేవలను ప్రవేశపెట్టింది మరియు ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 క్రింద దుకాణములు, సంస్థల రిజిస్ట్రేషన్లు మరియు నవీకరణలు మీ సేవ ద్వారా ప్రారంభమయ్యాయి. ఇతర కార్మిక శాసనముల క్రింద రిజిస్ట్రేషన్లు, ఇతర సేవలను కూడా ఆన్‌లైన్‌లో ఇంకా ప్రవేశ పెట్టవలసి ఉంది.

తదుపరి, వర్తింపబడు అన్ని కార్మిక శాసనముల క్రింద మరియు సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టము, 2000 యొక్క నిబంధనలకు దాఖలు చేయవలసి వుండు ఆన్‌లైన్ ను సుగమం చేయుటకు సమిష్టి రిటర్ను ద్వారా క్రమబద్ధం చేయవలసిన ఆవశ్యకత గల పైన పేర్కొన్న కార్మిక శాసనముల క్రింద యజమాని వివిధ రిటర్నులను దాఖలు చేయవలెను.

ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 రాష్ట్ర చట్టము కాగా, పైన పేర్కొన్న ఇతర 5 కార్మిక శాసనములు కేంద్ర చట్టములై వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వము సంస్థల కొరకు "సముచిత ప్రభుత్వము" అయినందున వాటికి వర్తించదగు నియమములను చేయుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు అధికారం ఒసగబడినది.

పైన పేర్కొన్న నిబంధనల దృష్ట్యా,-

(1) జారీ చేసిన తర్వాత పరిశీలన చేయుటకు లోబడి, అన్ని కార్మిక శాసనముల క్రింద ఆన్‌లైన్‌లో ఏకీకృత రిజిస్ట్రేషనును జారీచేయుటకు సుగమం చేయటం;

(2) జారీ చేసిన తేదీ నుండి ఏకరీతిగా మూడవ సంవత్సరపు మార్చి 31 తేదీ నాటికి రిజిస్ట్రేషను చెల్లుబాటును విహితపరచడం;

(3) "అన్ని కార్మిక శాసనముల క్రింద సమిష్టి రిటర్ను" మరియు ఆన్‌లైన్ దాఖలును సుగమం చేయుటను విహితపరచడం;

(4) ఈ చట్టం ప్రయోజనం కొరకు కార్మిక కమీషనరు ప్రాధికారి అయి ఉండుటకు నిర్ణయించడమైనది.

తదనుసారం తగిన శాసనం చేయవలెనని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

**కె. అచ్చెన్నాయుడు,**

కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ.

బిల్లులోని ఖండములు 1(3), 6, 7 మరియు 9 వాటిలో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకును మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. జారీ చేసిన అధిసూచనలు అన్నియు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయములకై ఉద్దేశించనవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయసదనముల సమక్షమునందు ఉంచవలెను. అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోబడి ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు, సాధారణమైనవి మరియు ప్రధానముగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ (కొన్ని సంస్థలచే వివిధ కార్మిక శాసనముల క్రింద ఏకీకృత రిజిస్ట్రీకరణ జారీ మరియు సమిష్టి రిటర్నులను సమర్పించుటకైన) బిల్లు, 2015ను రాష్ట్ర శాసన మండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కె. అచ్చెన్నాయుడు,**
కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.